విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం 7 సెప్టెంబర్ 2022





ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి మంగళవారం సాయంత్రం విశాఖ ఎయిర్‌పోర్టులో నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డికి కెకె రాజు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## శ్రీసిద్ధిబుద్ధి గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ దర్శనం



అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీ స్వామివారు సిద్ధిబుద్ధి గణపతిగా మంగళవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం ఉదయం నుంచి శ్రీ స్వామివారికి విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాలా అరుదైన అలంకరణతో శ్రీస్వామివారు భార్యలతో దర్శనం ఇవ్వడం వలన భక్తులు అందరూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అలంకారంతో స్వామి వారి సర్వ దర్శనం హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



సచివాలయాల బాధ్యతలను

## ఇద్దరు మంత్రులకు అప్పగించిన జగన్

**గ్రామ సచివాలయాలు బూడి ముత్యాలనాయుడికి అప్పగింత**

**వార్డు సచివాలయాలు ఆదిమూలపు సురేష్‌కు అప్పగింత**

**ఆదేశాలు జారీచేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి**







విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేర్చేందుకు ఉద్దేశించిన గ్రామ, వార్డు సచివాలయాల బాధ్యతలకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఓ నిర్ణయం తీసుకున్నారు. సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలను ఇద్దరు మంత్రులకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడుకు గ్రామాల్లోని సచివాలయాల బాధ్యతలను అప్పగించగా, పట్టణాల్లోని వార్డు సచివాలయాల బాధ్యతలను మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్‌లకు అప్పగిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.



## మార్క్ రాజకీయానికి పదునుపెట్టిన వైవీ

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపునకు వ్యూహం - క్యాడర్‌ను ఐక్యంచేసే పనిలో నిమగ్నమైన సుబ్బారెడ్డి**

**- సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ క్యాడర్‌కు పిలుపు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మార్కు రాజకీయానికి పదునుపెట్టారు. సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా వైవీ సుబ్బారెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, వార్డు వైసీపీ ఇన్‌చార్జ్‌లను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వన్‌సైడ్ చేసుకొనేందుకు వైవీ సుబ్బారెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా.. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో పాటు క్యాడర్‌కు వైవీ





సుబ్బారెడ్డి హితబోధ చేశారు. మంగళవారం సాయంత్రం మద్దిలపాలెం సమీపంలో వున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. ఎమ్మెల్సీలుగా ఓట్ల నమోదు కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తులను సిద్దంచేసే పనిని ఇప్పటికే ప్రారంభించినట్టు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు వివరించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ మిగతా11లో

## ప్రేమ సమాజం సేవలు స్ఫూర్తిదాయకం

**వృద్ధులు, అనాధలు, కుష్టిరోగులకు సేవలు అందించడం గొప్ప విషయం : మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాట**

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రేమ సమాజం సేవలు స్ఫూర్తిదాయకం వృద్ధులు, అనాధలు కుష్టిరోగులకు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు దశాబ్దాలుపైగా సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని కంభంపాటి అన్నారు. డాబాగార్డెన్స్‌లోని ప్రేమసమాజం మంగళవారం ఉదయం ఆయన సందర్శించారు. సమాజంలో అందుతున్న సేవలు మూగజీవాల నిర్వహణ వృద్ధులు అనాధ పిల్లలకు అనేక వసతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారు. ప్రేమసమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ కలిసి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలు అలంకరణ గావించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రేమసమాజంకు తనకు ఎంతో సంబంధం ఉందన్నారు. దశాబ్దాలు పైగా ప్రేమ సమాజం కంచర్ల రాం బ్రహ్మం, కంచర్ల మహాలక్ష్మి విశాఖతో పాటు చోడవరంలో సైతం సమాజాన్ని స్థాపించి ఎందరికో ఎక్కడ ఆశ్రయాన్ని అందించే అవకాశం కల్పించారు అన్నారు. ప్రస్తుత







ప్రేమ సమాజం కమిటీ అధ్యక్షులు సమాజ అభివృద్ధికి చేస్తున్న సేవను కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సేవ చేయడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సమాజంలోని అన్ని సౌకర్యాలకు కల్పించడంతో పాటు ఇక్కడ ఉండే వృద్ధులు అనాధ పిల్లలకు మరింత ధైర్యాన్నిచ్చే విధంగా ముందుకు కొనసాగుతున్నమన్నారు. ప్రేమసమాజాన్ని సందర్శించినందుకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సమాజం కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ, డాక్టర్ విశ్వేశ్వరరావు, నరసింహ మూర్తి, కార్యవర్గ సభ్యులు బాలబాలికలు వృద్ధులు పాల్గొన్నారు. అనంతరం సమాజంలో ఉన్న బాలబాలికలకు వృద్ధులకు గవర్నర్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు.

కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక

## భారత్ జోడో అంటూ కాలి నడకా ?

**- 1.26 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం : ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కాంగ్రెస్‌ను ముక్కలు చెక్కలు చేసి దేశాన్ని కలుపుతామంటూ భారత్ జోడో పేరుతో బయలుదేరుతున్న రాహుల్ గాంధీ పాదముద్రలు కేవలం 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను మాత్రమే తాకుతాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాలినడక భారత్ జోడో పేరిట బుధవారం నుంచి మొదలవుతోందన్నారు. మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటే ఈ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కనీసం సగం ప్రాంతాల జోలిక పోకుండా దేశ చిత్రపట ంలో నిట్టనిలువుగా నడిచిపోవడం ఎవరిని ఉద్ధరించడానికో ? ఆయన ప్రశ్నించారు. ఈ ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్తను పీడిస్తోందన్నారు. పూర్వపు కాంగ్రెస్ కంచుకోటలు ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని రెండు పట్టణాలు ఆలూరు, వికారాబాద్ మీదుగానే రాహుల్ నేతృత్వంలోని పాదయాత్రికుల బృందం నడుచుకుంటూ పోతుందన్నారు. రాహుల్‌గాంధీ కిందటిపార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వాయినాడ్ ఉన్న కేరళలో, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్నాటకలో ఎక్కువ ప్రాంతాలు మీదుగా రాహుల్ గాంధీ జోడో యాత్ర శరవేగంతో సాగుతుందన్నారు. దక్షిణాదిలో తోకపార్టీగా ఉన్న తమిళనాడు, తెలంగాణాలో నామమాత్రపు పార్టీగా, అసలు కాలుమోపే చోటే లేని ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ నీళ్లు వదిలేకోబట్టే రాహుల్ యా త్ర రూట్ మ్యాప్ ఇలా ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కోటలు కూలే ్చసిన ఇతర పార్టీల నాయకులు, సివిల సొసైటీ నాయకులు కాళ్లావేళ్లా పడుతూ రాహుల్ పాదయాత్ర మొదలెట్టడం పెద్ద విషాదమన్నారు. మిల్లే కదమ్, జుడే వతన్ (కలిసి నడుద్దాం, ఈనేలన కలుపుదాం) అనే ట్యాగ్ లైన్ భారతజోడో యాత్ర డొల్లతనాన్ని వెల్లడిస్తోందన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు పోయేలా చేసిన బలమూన ప్రాంతీయ నేతల నాయకత్వన మిగతా 11లో

## కోడివ్యర్థాల టెండర్లు రద్దు

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



ప్రభాతవార్త, విశాఖపట్నం

జీవీఎంసీ పరిధిలో నిర్వహి స్తున్న కోడి వ్యర్థాల తరలింపు టెండర్లను రద్దుచే స్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ -22న పిలిచిన కోడి వ్యర్థాల తరలింపు టెండర్‌లో వర్క్-1 మెసెస్ వైఖాఖీ ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్, వర్క్-2 మెసెస్ కర్రి శ్రీనివాసరెడ్డి, వర్క్ 3, 4 మెసెస్ శ్రీ ఎంటర్‌ప్రైజెస్ దక్కించుకున్నాయన్నారు. కోడివ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలింపులో జీవీఎంసీ టెండర్ విధి విధానాలలో గుత్తేదారులు విఫలం అయ్యారని, కోడి వ్యర్థాలను అనధికారికంగా చేపల చెరువులకు తరలిస్తున్నారని సమాచారం మేరకు ప్రత్యేక బృందాల ద్వారా దాడులు నిర్వహించి అనధికార కోడి వ్యర్థాల ను తరలింపు చేస్తున్న వాహనాలను సీజ్ చేశామన్నారు. వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించామన్నారు. వారిపై క్రిమినల్ కేసులు పెట్టమని అధికారులను ఆదేశించామన్నారు. గుత్తేదారులు టెండర్ల షరతులను ఉల్లంఘించినందున సదరు టెండర్లను రద్దుచేసి నూతనంగా ఇ-టెండర్లను ఆన్‌లైన్ ద్వారా పిలవడానికి అధికారులను ఆదేశించామన్నారు. తదుపరి టెండర్లు పిలిచే వరకూ జీవీఎంసీ వాహనాల ద్వారా కోళ్ళ వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకుతరలించాలని సిటీ వెటర్నరీ అధికారికి ఆదేశాలు జారీ చేశారమన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ ఉద్యోగులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. రెవెన్యూ అధికారులు నూతన చట్టాలు, నిబంధనలపై అవగాహన పెంచుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినట్టు తెలిసిన వెంటనే సర్వేయర్, రెవెన్యూ అధికారులు సంబంధిత భూ కబ్జాదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అసవరమైతే జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపా డాలన్నారు. అదే విధంగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రక్షించిన వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా గెడ్డలు, పోరంబోకు, కాలువలు, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు. ప్రజలు వారి సమస్యలతో కార్యాలయాలకు వచ్చినప్పుడు వారితో మిగతా11లో

## చినయాతపాలెం బాణసంచా గోదాంలో పేలుడు

**- ఐదుగురికి తీవ్రగాయాలు**

**- అనుమతులు లేకుండా తయారు చేస్తున్నట్టు గుర్తింపు**

**- బాణసంచా తయారీ ముఠాలో విశాఖకు చెందిన ఇద్దరి పాత్ర**





(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసే ముఠాలు ఎక్కువవుతున్నారు. ఆ విధానంగా తయారు చేసిన బాణసంచాను గోదాంలలో నిల్వ చేయడం, ప్రమాదవశాత్తు జరిగే పేలుళ్ల వలన భారీగా ప్రాణనష్టంకు కారకులుగా మారుతున్నారు. ఈ తరహా సంఘటనలెన్నో తరచూ ఎక్కడికక్కడ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీ పరిధిలో ఓ బాణా సంచా గోదాంలో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక చిన్న యాతపాలెం సమీపంలోని ఓ గొడౌన్‌లో జరిగింది. పేలుడు బారిన పడిన క్షతగాత్రుల్ని హుటాహుటిన మిగతా11లో

## అర్థరాత్రిళ్ళు అంధకారం

**గంటల తరబడి అప్రకటిత విద్యుత్ కోతలు-గగ్గోలు పెడుతున్న**

**వినియోగదారులు-భూగర్భ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయమే.**

ప్రభాతవార్త, విశాఖపట్నం

రాత్రి ఒంటి గంట.. తిరుగుతున్న ఫ్యాన్ ఆగిపోతుంది. చిమ్మచీకటి. కరెంటు పోయింది వస్తుందిలే అని సరిపుచ్చుకుంటారు. కాలం గడుస్తుంటుంది. కరెంటు జాడ కనిపించదు. తీవ్ర ఉక్కపోత. ఎక్కడో మూలన పడేసిన విసినకర్రలు వెతుకుంటారు. ఒకవైపు దోమల దండయాత్ర. వీటితో యుద్ధం మిగతా11లో

## ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యం

**ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ**



పాడేరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యం మీద దృష్టి పెడితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఐటిడిఏ పిఓ రోణింకి గోపాలకృష్ణ అన్నారు. ఐటిడిఏ అందిస్తున్న ఎన్ఐటి జెఇఇ నీట్, లాసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా నిర్ధేశించుకోవాలన్నారు. శిక్షణకు ఎంపికైన విద్యార్థులు, తల్లిదండ్రులతో మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా11లో

## అప్పన్నపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

**- పెందుర్తి సిఐకి గాయాలు**

**- నైట్ రౌండ్స్ డ్యూటీలో ఘటన**

**- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న పోలీసులు**







(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో వరుస రోడ్డు ప్రమాద ఘటనలలో పోలీసులు మృతి చెందడం లేదా గాయాల పాలవుతు న్నా రు. ముఖ్యంగా రాత్రి విధుల్లో ఉన్న సమయంలో అధికారులు, సిబ్బంది ప్రమాదాలకు గురవుతున్నారు. తాజాగా రోడ్డు ప్రమాదంలో పెందుర్తి సిఐ వెంకీనాయుడుకు గాయాలయ్యాయి. ఈ సంఘటన పెందుర్తి పిఎస్ పరిధి, అప్పన్నపాలెం మిగతా11లో

# 10న శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసూక్త హోమం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



స్థానిక విశాఖ మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 9 గంటలకు మన్యుసూక్తహోమం జరుపు బడునని, ఈ మన్యుసూక్తం ఫలితం నరఘోష, ఋణభాద, శత్రుబాధ నివారణ, గ్రహదోష, శాంతి కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పూజా రుసుము 516/-లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీసిద్ధాంజనేయస్వామి ఆలయంలో సింధూర అర్చన



అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

సామూహిక సుందరాకాండ పారాయణ జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసియున్న శ్రీ యోగసిద్ధాంజనేయ స్వామివారి ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు విశేష అర్చనలు సింధూర అర్చన చేశారు. సన్నిధిలో భక్తులచే సామూహిక సుందరాకాండ పారాయణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయకమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటరుల కె అనిల్‌కుమార్‌రాజు, పి.ఉషశ్రీ, నీలి రవి, పైడిరమణ, కిరణ్‌రాజు, వసంతల అప్పారావు, బాబురావు, కోడూరి సుశీల, జి కృపా, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రొంగలి కుటుంబం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానంలోని కలియుగ దైవం, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులు శ్రీ వెంకటేశ్వరస్వామిని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం కుటుంబంతో పాటు దర్శించుకున్నారు. శ్రీ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సంజీవయ్యనగర్‌లో మెగా మెడికల్ క్యాంప్ ప్రారంభించిన జాన్‌వెస్లీ

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



సంజీవయ్యనగర్‌లో సిఎల్‌సి మినిస్ట్రీస్ అధినేత సుధీర్‌కుమార్ మహంతి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ బొల్లవరం జాన్‌వెస్లీ పాల్గొని మెడికల్ క్యాంపు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని అలాంటి వైద్యసేవలను ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. సుధీర్‌కుమార్ ఈ ప్రాంతానికి చేస్తున్న సమాజిక సేవలో చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాబోయే రోజుల్లో ఇంకా ఇలాంటి సేవలు సమాజానికి చేయాలని జాన్‌వెస్లీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫ్రెడ్ మహంతి, నెల్లూరు మెడికల్ టీం సభ్యులు రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయురాలు గీతాంజలికి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సైన్స్ విభాగానికి చెందిన అధ్యాప కురాలు డా.కె గీతాంజలికి కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ ఎస్ శోభారాణి అభినందించారు. ఈ ఆత్మీయ సభలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, ఏజీఓ డాక్టర్ కె సుధ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ అధ్యాపకబృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగృహాల కేటాయింపులో న్యాయం చేస్తా

## డ్రా ద్వారా గృహాల కేటాయింపు చేసేలా కృషిచేస్తా : చిలకపేట బాధితులకు వైవీ సుబ్బారెడ్డి హామీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 39వ వార్డు, చిలకపేటలో నిర్మితమైన టిడ్కో గృహాల కేటాయింపులో డ్రా లేకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు చేశారంటూ ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డికి బాధితులు ఫిర్యాదు చేశారు. మంగళవారం విశాఖ వచ్చిన వైవీ సుబ్బారెడ్డిని ఎయిర్‌పోర్టులో చిలకపేట బాధితులు ఆయన్ని కలిసి... ఇప్పటివరకు జరిగిన విషయాలను వైవీ సుబ్బారెడ్డికి వివరించారు. డ్రా తీయకుండా.. గృహాలను కేటాయించారని, 65పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు రెండు, మూడు అంతస్తుల్లో వున్న గృహాలను తీసుకోవాలంటూ అధికారులు హుకుం జారీచేశారంటూ వైవీ సుబ్బారెడ్డికి వివరించారు. డ్రా తీయకుండా స్థానిక ప్రజాప్రతినిధికి తొత్తుగా వ్యవహరిస్తూ... ఆ గృహాలను తీసుకోవాలంటూ.. సచివాలయ సిబ్బంది వత్తిడి తెస్తున్నారంటూ బాధితులు సుబ్బారెడ్డికి వివరించారు. సమస్యను విన్న వైవీ సుబ్బారెడ్డి... న్యాయం జరిగే టట్లు చూస్తానని, అందరి సమక్షంలో డ్రా తీసి.. బాధిత కుటుంబాలకు గృహాలను కేటాయించేటట్లు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరును ఇవ్వడమే నా లక్ష్యం

## న్యాయంపూడి గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త





పాయక రావుపేట నియోజక వర్గంలో ప్రతీ మారుమూల ప్రాంతానికి ఇంటింటికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా త్రాగునీటిని అందించడమే నా ప్రధాన లక్ష్యమని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడపకగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని న్యాయంపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాబూరావు, గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయంపై వృద్ధులు, మహిళలు, యువకులు, గృహిణులను అడిగి తెలుసుకున్నారు. పథకాలన్ని సక్రమంగా అందుతున్నాయని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నిరుపేదలైన కొంతమంది మంది ఇళ్లస్థలాలు లేవని, ఇళ్లు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన తక్షణమే అర్హులైన వారిని గుర్తించి, వారికి ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సొంత స్థలం ఉంటే ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. అనంతరం ఒక వృద్ధుడు వికలాంగుల పించన్ మంజూరుకోసం ఎమ్మెల్యేను కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిటిసి ఆకేటి గోవిందరావు సి.హెచ్.బి అగ్రహారం, వెదుర్లపాలెం గ్రామానికి జలసిరి ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయలు పనులు త్వరగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి ఆకేటి గోవిందరావు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చూపించిన మార్గంలో ప్రయణిస్తున్న ప్రజలకు సేవలందించడమే నా ప్రధాన లక్ష్యమని అన్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని, అన్ని గ్రామాలపై పూర్తిస్థాయిలో పట్టుఉందని అన్నారు. ప్రధానంగా విద్యా, వైద్యం, త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, ప్రజల దీవెనలు ఎప్పుడు ఉండాలని అన్నారు. ఆయనతో పాటు సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు గూటూరు శ్రీను, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు, వెదుర్ల వెంకటరమణ, బచ్చల రాజు, వెదుర్ల పాపారావు, సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్ఆర్డి వెంకట నారాయణ, ఏపీఓ ఈశ్వరరావు, కార్యదర్శి నర్సింహరావు, పలువురు మండలస్థాయి అధికారులు ఉన్నారు.

# కళ్యాణ్‌దాస్ మహరాజ్, యోగింద్రసింగ్ యాదవ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన చారిత్రాత్మకమైన అయోధ్య హనుమాన్ దేవాలయ పీఠాధిపతి అయోధ్య హనుమంతుని సేవలో నిత్యం అన్నదానం చేస్తూ గొప్ప సేవాభావం కలిగి ప్రపంచంలో అనేకమంది ప్రముఖులతో నిత్యం బిజీగా వుండే స్వామిజీ బాబా కళ్యాణ్‌దాస్ మహారాజ్‌కి, కార్గిల్ విజయ వీరుడు సుబేదార్ మేజర్, హానరరీ కెప్టెన్ పివిసి కమిషన్ మెంబర్ కార్గిల్ యుద్ధ సమయంలో 17 బుల్లెట్లు శరీరంలోకి దిగిన ఆత్మవిశ్వాసం కోల్పోకుండా కార్గిల్ విజయంలో కీలకపాత్ర పోషించిన భారతదేశంలో సైన్యంలో అత్యున్నత పురస్కార గ్రహీత పరమవీరచక్ర పొందిన



యోగే ంద్ర సింగ్ యాదవ్‌లు మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పలికారు. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు ఆలయ సాంప్రదాయం ప్రకారం అందజేశారు. దర్శన అనంతరం స్వామిజీ కళ్యాణ్‌దాస్ మహారాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థను కొనియాడారు. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతిలో ప్లాస్టిక్ లేకుండా చేపడుతున్న చర్యలు, నిరంతరం లక్షల్లో వస్తున్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అయోధ్య హనుమాన్ దేవాలయ పీఠాధిపతులు నిరంతరం ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులతో పాటు దేశ ప్రధాని మోధి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అనేకమంది మంత్రులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు సందర్శనతో ఎల్లప్పుడూ బిజీగా వుండే శ్రీ కళ్యాణ్‌దాస్ మహారాజ్ తిరుమల రావడం, శ్రీహరిని దర్శించుకోవడంతో పాటు తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. ఈ నేపధ్యంలో శ్రీ కళ్యాణ్‌దాస్ మహారాజ్‌ను సన్మానించే అవకాశం కలగడం, గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు.

# జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో తేజాకు బంగారు పతకం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



బెంగుళూరులో ఈనెల 3, 4 తేదీల్లో జరిగిన 70వ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున బరిలోకి దిగిన విశాఖ బాడీ బిల్డర్ కట్టా తేజా బాబా బంగారు పతకం సాధించారు. తేజా గతంలో ఐదు సార్లు మిస్టర్ ఆంధ్రలో బంగారు పతకం సాధించారు. ఎన్ఎడి ఏరియాలో ఉన్న ఎరినా ఫిట్నెస్ జిమ్ కోచ్ గేదెల వెంకటేష్ శిక్షణలో రాటుదేరిన తేజాకు జాతీయ స్థాయిలో పతకం సాధించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేజాను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎస్ శివశంకర్, కిలాని గణేష్, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కంచర్ల అచ్యుతారావు తేజాను సత్కరించారు. వచ్చేఏడాది జనవరిలో 71వ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలు ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించడానికి ఇండియన్ ఫిట్నెస్ అండ్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అనుమతి ఇచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్, ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.జోగిరాజు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోటరీ వైజాగ్ అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణకుమార్‌తో పాటు వైజయంతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ వైజాగ్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ కాళీ ప్రసాద్, నగేష్‌కుమార్, చలమాజీ గుప్తా, శశి జైస్వాల్, ఎఎస్ గోపాల్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూట్‌కోర్టు పోటీల విజేత భోపాల్ జట్టు

రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులలో విషయ పరిజ్ఞానం వాదనా పటిమను పెంచడానికి గాను గత నాలుగు రోజులుగా గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మూట్‌కోర్టు పోటీలలో భోపాల్‌కు చెందిన నేషనల్ లా ఇనిస్టిట్యూట్ యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచింది. గీతం వ్యవస్థాపకుడు స్వార్గీయ డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలలో విజేతల వివరాలను గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ గీతం మూట్ అండ్ అడ్వకసి కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ అనితారావు మంగళవారం ప్రకటించారు. పోటీలలో బెంగళూరుకు చెందిన క్రిస్టి విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలో నిలవగా ఉత్తమ రీసెర్చర్ అవార్డుకు నాగపూర్‌లోని సింబయాసిస్ విశ్వవిద్యాలయం విద్యార్థిని అపూర్వ పాండే ఎంపికయ్యారని, ఉత్తమ స్పీకర్‌గా నేషనల్ లా ఇనిస్టిట్యూట్ యూనివర్సిటీ (భోపాల్) విద్యార్థి దివ్యాంశ్ మొరోలియా ఎంపికయ్యారని ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. మేధో హక్కులకు సంబంధించిన కేసుల పరిష్కారంపై ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహజంచగా ఫైనల్స్‌లో విజేతలను నిర్ణయించడానికి కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ మంతా, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంధిల్ రామమూర్తి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు. దేశంలోని దాదాపు 20 న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థి జట్లు పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు.

# ఓవర్ లోడ్ ప్రయాణం ప్రమాదకరం

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ -1 ట్రాఫిక్ సిఐ లీలారావు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-1 ట్రాఫిక్ సిఐ లీలారావు అన్నారు. ఈమేరకు మంగళవారం ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి శాంతిపురం కూడలి వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆయన పలు సూచనలు అందించారు. ఆటో డ్రైవర్లు అన్ని ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించడం ప్రమాదకరమని, సమీప సేఅ మార్గంలో పరిమిత వేగంతో మాత్రమే ఆటోలు ప్రయాణిం చాలన్నారు. ఓవర్ లోడ్‌తో ప్రయాణం ప్రమాదకరమని అన్నారు. పరిమితికి మించిన ప్రయాణికులను అనుమతించవద్దని, తనిఖీల్లో అటువంటి వారిని గుర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోలకు క్రమం తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. జాతీయ రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు నిర్ణీత దూరం పాటించాలని సూచించారు. నాణ్యత కలిగిన హెల్మెట్ ధరించాలని, ప్రమాదంలో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ సిఐ లీలారావుతో పాటుగా ట్రాఫిక్ మహిళ ఎస్ఐ వాణిశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరువర్గాలు కొట్లాట - ఇరువురి తీవ్రగాయాలు

## ఆస్పత్రికి తరలింపు





నక్కపల్లి, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

పశువులు వ్యాపారంలో పంతాలకు పోయి చివరకు ఒకరుపై ఒకరు దాడి చేసుకునే పరిస్థితి మండలంలోని ఉపమాక శివారు మనభవానిపాలెంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్ల దేవుళ్లు, మనబాల చిన్నారావు, అదే గ్రామానికి చెందిన కొలిబాని శ్రీను, అప్పారావు, గొర్ల బుజ్జి, కె.నానాజీ, కె.రత్నంలు అనకాపల్లి జిల్లా పరవాడ పశువుల సంతకు వెళ్లారు. సంతలో దేవుళ్లు , చిన్నారావులు పశువులను బేరంచేసి అడ్వాన్సు ఇచ్చారు. అదే సంతలో ఉన్న కొలబాని శ్రీను, అప్పారావు, బుజ్జి, చిన్నారావులు వారు బేరం ఆడిన పశువులను వీరు కూడా బేరం ఆడటంతో ఘర్షణపడ్డారు. ఆ మనస్పర్ధలు అక్కడితో వదిలేయకుండా కొలబాని శ్రీను ముందుగా ఇంటికి చేరుకొని వారితో తగాదాకు సిద్ధమయ్యాడు. ఈ విషయాన్ని గమనించని చిన్నారావు, దేవుళ్లు మనభవానిపాలెం వస్తుండగా వీరిపై దాడి చేశారు. ఈ దాడిలో చిన్నారావు, దేవుళ్లకు బలమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తలకు, కాళ్లకు బలమైన గాయమైన ఇరువురి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో విశాఖపట్నం ఆస్పత్రికి తరలించారు. చిన్నారావు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ.ఎస్.ఐ ఎన్.సత్యనారాయణ కేసునమోదు చేశారు. ఈ కొట్లాట గ్రామంలో వ్యాపించడంతో ముందస్తుగా సి.ఐ నారాయణరావు ఆదేశాల మేరకు పికెట్ ఏర్పాటు చేశారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు

ఎలమంచిలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజక వర్గం అచ్చుతాపురం మండలం ఎంజెపురం సచివాలయం ఎంజె పురం గ్రామంలో మంగళవారం ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకు



అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కాపులుప్పాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



పరదేశిపాలెం 4వ వార్డు కాపులుప్పాడ, సచివాలయం కల్లివానిపాలెం, సోమన్న పాలెంలో రెండవ రోజు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రజలందరి వద్దకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏవిధంగా చేరుతున్నాయో అడిగి



తెలుసుకున్నారు. ఎక్కడికి వెళ్ళిన ప్రజలలో మంచి స్పందన వుందని తెలిపారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొంతమంది తీసుకువచ్చిన సమస్యలపై స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గీతం ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహార కిట్‌ల పంపిణీ



రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పోషకాహర వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం (గీతం విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్) ఆధ్వర్యంలో స్థానిక పెదజాలరిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, స్థానిక శాసనసభ సభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు గర్భిణి స్త్రిలకు పోషకాహర కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం లోపం వల్ల పుట్టే పిల్లలలో శారీరక లోపాలు తలెత్తుతాయన్నారు. బాలలకు మహిళలకు పోషకాహారం తగినంత ఇవ్వడం ద్వారా దేశ విద్యా, ఆర్థిక ఆరోగ్య రంగాలలో ప్రమాణాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రొ-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం మహిళా సాధికారిక విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ సురేఖ చల్లా, కన్వీనర్ డాక్టర్ స్వాతి చిక్కాల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎమ్‌వివి మురళీమోహన్ జిమ్‌సర్ ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్య నిపుణులు డాక్టర్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోషకాహర లోపాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను పోషకాహర నిపుణురాలు పి మానసలక్ష్మి వివరించారు. విటమిన్‌లు, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే తాజాపండ్లు కూరగాయాలతో పాటు చిరు ధాన్యాలతో చేసిన మాల్ట్‌లను తీసుకోవడం ద్వారా పోషకాహర లోపాలను అధిగమించవచ్చునని తెలిపారు. సరైన పోషకాలు లభిస్తే బాలలలో మహిళలలో అనారోగ్యాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. స్థానిక నాయకులు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ సృజనాత్మక శక్తికి ప్రత్యామ్నాయం లేదు

## గీతంలో అమెరికా డిజైనింగ్ నిపుణుడు భానోజ్

రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మానవ సృజనాత్మక శక్తికి ప్రత్యామ్నాయం అంటూ లేదని ముఖ్యంగా కంప్యూటర్లు ఆటోమేషన్ వంటివి ఎప్పటికీ పోటీ కాదని అమెరికాలోని న్యూజెర్సి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ బి డి మెడికల్ ఫార్మా స్యూటికల్స్ సిస్టమ్స్ సీనియర్ స్టాఫ్ ఇంజనీర్ డాక్టర్ సి త్రివిక్రమ భానోజీరెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలు, అధునాతన ఉత్పత్తులను మార్కెట్‌లో పరిచయం చేయగలిగే పరిశ్రమలు మాత్రమే భవిష్యత్తులో పోటీని తట్టుకు నిలబడగలదన్నారు. గత దశాబ్ది కాలంలో మానవ వనరులపై అధ్యాయనాల ద్వారా నేటి యువతరం ఎలాంటి విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి అనేది స్పష్టంగా గుర్తించారని తెలిపారు. ప్రపంచం వ్యాప్తంగా వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుని నూతన సాంకేతిక పరిజ్ఞానం పెంచుకునే యువతకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ మార్గాలలో విషయ పరిజ్ఞానాన్ని సేకరించడం తాము పనిచేసే సంస్థల నిర్వహణ విధానంలో పాలు పంచుకోవడం, నూతన ఆవిష్కరణల ద్వారా సంస్థ ప్రగతిలో భాగస్వామ్యులు కావడం అవసరమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి శ్రీనివాస్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ రామోహనరావు, డాక్టర్ ఆర్ భానుపవన్, డాక్టర్ ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

★I, KAMMELLA PUSHPAVATHI (Old name) W/o Kammella Bangaruvarma R/o 3-69, Bheemali, Lakkavarapukota, Vizianagaram, changing my name from Kammella Push pavathi (OLD Name) to KAMMELLA PUSHPA LATHA (New Name) W/o Kammella Bangaru varma hence forth being called as KAMMELLA PUSHPALATHA (New Name) for all purposes.5.

(Ro.No.28760)


# రికార్డులు పరిశీలన - సంతృప్తి

నక్కపల్లి,సెప్టెంబర్6,ప్రభాతవార్త:

నక్కపల్లి సచివాలయాన్ని డిఎల్‌డిఓ ఉదయ్‌శ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓఆర్‌డి వెంకట నారాయణల ఆధ్వర్యంలో రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీకి సంబంధించి నిర్వాహణ సక్రమంగా ఉండటం గమనించిన ఆమె ఈ.ఓ. పంచాయితీ కార్యదర్శి పి.వి.పి. రాజశేఖర్‌ను అభినందించారు. రికార్డుల నిర్వాహణ విధంగా ఉండాలని సచివాలయ సిబ్బంది కార్యాదర్శిని సంప్రదించి సేవలను ప్రజలకు అందేటట్లు ప్రయత్నించాలని సూచించారు.


ప్రభాత వార్త

**కంప్యూటర్ ఆపరేటర్ కావలెను**

కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## మార్క్ రాజకీయానికి పదునుపెట్టిన వైవీ

7వ పేజీ తరువాయి

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు. ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కెకె రాజు మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని, అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ముఖ్యనాయకులు దాడి వీరభద్రరావు, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, కన్నబాబురాజు, అదీప్‌రాజ్, బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు చెంగల వెంకటరావు, తిప్పల గురుమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక భారత్ జోడో అంటూ కాలి నడకా ?

7వ పేజీ తరువాయి

జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీలతో మాట్లాడడం చేతకాదు రాహుల్‌కిని ఆయన ఆరోపించారు. విడిపోని భారత్ భూభాగాలను కలపడం ఆయనకెలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీలోని ఆలోచనారాహిత్యానికి అద్దంపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక తల్లి వంటి కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టి తల్లికొడుకులు చిందరవందర చేశారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటించిన మంటలు కాంగ్రెస్ పతనానికి దారితీశాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కలలో కూడా గెలవలేని పరిస్థితులను పార్టీ హైకమాండ్ పేరుతో సృష్టించిందన్నారు. విభజిత ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోయిందని, తెలంగాణాలో కొన ఊపిరితో కాళ్లూ చేతులు కొట్టుకుంటోందన్నారు. కాంగ్రెస్ కనీసం వందసీట్లను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేకుండా సోనియా, రాహుల్‌గాంధీ చేసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో నూతన శకం 1,26,622.23 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండల ఆమోదించిందన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన పలు పెట్టుబడుల ప్రతిపాదలనకు సీఎం జగన్ అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని ఆయన తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో 36,380 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దూసుకుపోతోందని ఆయన చెప్పారు.

## అప్పన్నపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

7వ పేజీ తరువాయి

వద్ద జరిగింది. పెందుర్తి సిఐ వెంకీనాయుడు సోమవారం నైట్ డ్యూటీకి హాజరయ్యారు. ఈమేరకు విధులు ముగించుకొని మంగళవారం 3.30 గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో మ్యాక్స్ వాహనం వచ్చి సిఐ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సిఐ వెంకినాయుడుకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో అతన్ని ఆరిలోవ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మ్యాక్స్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## చినయాతపాలెం బాణసంచా గోదాంలో పేలుడు

7వపేజీ తరువాయి

స్థానికులు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని సబ్బవరం పోలీసులు, ఫైర్ సిబ్బంది చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. రహస్య ప్రాంతంలో బాణాసంచా తయారు చేస్తూ జనాలకు ఇబ్బంది పెడుతున్నారని, ఆ ముఠా గుట్టురట్టు చేయాలని కోరారు. ఈ స్థానికులు ముఠాలో విశాఖలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తుల పాత్ర ఉన్నట్టు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఇప్పటికే పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వాస్తవానికి సమీపంలోని గ్రామస్తులు ఉదయం వేళ వంట చేస్తుండగా ఈ పేలుడు సంభవించినట్టు చెబుతున్నారు. సబ్బవరం మండలం ఆరిపాక శివారు చినయాతపాలెం వద్ద నిల్వ ఉంచిన బాణాసంచా పేలడంతో అక్కడ ఉన్న ఎస్.దుర్గా పేలుడు ప్రసాద్ (38), బి.మహేష్ (35), కె.లక్ష్మి (45), బి.శంకరరావు (40), కనకకుమారి (38)లకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో చోడవరం అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఒకరిని విశాఖ కెజిహెచ్‌కు తరలించగా మిగిలిన వారిని అనకాపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ వివిద త్రినాథరావు, ఈఎనీ వై.అప్పల నాయుడు, వై.ఎర్రినాయుడులు ఆధ్వర్యంలో అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రికి తరలించారు.

## ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యం

7వ పేజీ తరువాయి

మాట్లాడుతూ శిక్షణకు జంబ్లింగ్ విధానంలో రెండంచెల పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేశామన్నారు. ఒక్కొక్క విద్యార్థిపై సుమారు రూ.50 వేలు ఐటిడిఏ నిధులు ఖర్చుపెడుతున్నామన్నారు. జెఇఇకి 50 మందికి నీట్‌లో 30 మందికి లాసెట్‌లో 20 మందికి శిక్షణ అందిస్తామన్నారు. రాజస్థాన్ కోట విద్యా సంస్థ నుంచి స్టడీ మెటీరియల్ సేకరించి విద్యార్థులకు సరఫరా చేస్తామన్నారు. సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు సకాలంలో శిక్షణా సంస్థకు చేరుకునేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఈ నెల 8 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఎంపికైన విద్యార్థులు 7వ తేదీనాటికి మారిక వలస శిక్షణా సంస్థకు చేరుకోవాలన్నారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో శిక్షణ పొంది గత ఏడాది జెఇఇ, నీట్, లాసెట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రాజెక్టు అధికారి శాలువా కప్పి సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సిహెచ్ బాలకృష్ణను ఐటిడిఏ తరుపున శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, మారికవలస కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శివ ప్రసాద్ గురుకులం ప్రిన్సిపాల్ డా.ఎన్.జి.కిషోర్‌బాబు పాల్గొన్నారు.

## అర్ధరాత్రిళ్ళు అంధకారం

7వ పేజీ తరువాయి

చేస్తూనే విద్యుత్ శాఖ ఉద్యోగులను తలుచుకుని వారికి ఫోన్లు చేయడానికి యత్నిస్తుంటారు. కొందరు సబ్ స్టేషన్‌కు ఫోన్లు మీద ఫోన్లు చేస్తూ కాలంవెళ్ల దీస్తుంటారు. మరికొందరు విద్యుత్ శాఖ ప్రకటించిన ఆన్‌లైన్ కంప్లైంట్ బుకింగ్ నెంబరుకు ఫోన్లు కొడుతూనే ఉంటారు. చివరాకరికి తెల్లవారుజాము 3 గంటలతో 4 గంటలకో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరుగుతుంది. హమ్మయ్యా అనుకుంటూ కనుకు తీస్తున్నారు. ఇదీ గత రెండు రోజులుగా పెద్దవాల్తేరు, డాక్టర్స్ కాలనీ, శివాజీపాలెం, ఎంవీపీ కాలనీలోని కొన్ని సెక్టార్లలో విద్యుత్ వినియోగదారులు అర్ధరాత్రి పడుతున్న ఇబ్బందులు, ఇక్కట్లు. ఆదివారం రాత్రి సుమారు ఒటి గంటకు పైతెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒక పైపు వాతావరణంలోని మార్పు కారణంగా తీవ్ర ఉక్కపోతతో జనం గత కొన్ని రోజులుగా అల్లాడిపోతున్నారు. ఒక వైపు ఫ్యాన్ తిరుగుతున్నా రెండోవైపు చెమట్లతో జనం అల్లాడుతున్నారు. ఏసి గదిలో తప్ప బయట ఉండలేని పరిస్థితి. ఈ స్థితిలో అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జనం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసినా స్పందన కరువైంది. విద్యుత్ ఉద్యోగులకు ఫోన్ చేస్తే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండంటూ ఉచిత సలహా ఇచ్చి మిన్నకున్నారు. ఏదైతే ఏం చివరాకరికి తెల్లవారుజామున 3.45 నిమిషాలకు సరఫరా పునరుద్ధరణ జరిగింది. దీంతో ఊపిరి పీల్చుకున్న జనం నిద్రలోకి జారిపోయారు. ఇక సోమవారం అర్ధరాత్రి తిరిగి ఇదే పరిస్థితి ఎదురైంది. రాత్రి ఒంట గంట సమయంలో పెదవాల్తేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విజయనగరం ప్యాలెస్ లేఅవుట్, పెదవాల్తేరు, శివాజీపాలెం, డాక్టర్స్ కాలనీ, ఎంవీపీ కాలనీలోని ఉషోదయ జంక్షన్, ఆదర్శ్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పలువురు ఏపీఈపీడీసీఎల్ ఆన్‌లైన్ ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సుమారు గంటన్నర తరువాత తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది. ఇదిలాఉండగా ఈదురు గాలులు లేవు, భారీ వర్షాలు లేవు మరి అర్ధరాత్రి ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఎందుకు అంతరాయం ఏర్పడుతుందో అంతుపట్టని విషయం. పై తెలిపిన ప్రాంతాల్లో 90శాతం వరకూ భూగర్భ విద్యుత్ లైన్లు పూర్తయి ఏళ్ళు గడిచాయి. మరి భూగర్భ విద్యుత్ సరఫరాలోనూ అర్ధరాత్రి ఎందుకు గంటల తరబడి అంతరాయాలు ఏర్పడుతున్నాయో మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

7వ పేజీ తరువాయి

సహనంతో మాట్లాడి వారి సమస్యలను తీర్చే విధంగా రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారించాలని, ఒక నిర్ణయం ద్వారా అనేక మంది ప్రజలకు ఉపయోగపడే సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 1,4,000 ఇళ్ళ స్థల పట్టాలు పంపిణీకి భూ సేకరణ, ఇతర పనులకు నిరంతరం శ్రమించిన అధికారులను అభినందించారు. త్వరలో ఒకేసారి సుమారు లక్ష ఇళ్ళ నిర్మాణం ఒక యజ్ఞంలా ప్రారంభించి ముందుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారులందరూ ముందుగా రావాలన్నారు. త్వరలో ఒక మండలాన్ని ఒక యూనిట్‌గా జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులందరూ రాత్రి బస చేసి ఆ మండలంలో ఉన్న అన్ని కార్యాలయాలతో పాటు చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వారంలో మూడు రోజుల పాటు క్షేత్ర పరిశీలన చేయాలని సదరు వివరాలను కలెక్టర్‌కు తెలిపాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాధన్, డిఆర్‌ఓ శ్రీనివాసమూర్తి, విశాఖపట్నం, భీమిలి ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్‌నగర్ డంపింగ్ యార్డును తొలగించాలి

### అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సిల్వర్‌నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి

పాడేరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

పాడేరు పట్టణం సిల్వర్ కాలనీకి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వేరే ప్రదేశానికి మార్చాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సిల్వర్‌నగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో సిల్వర్‌నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో జనావాసం లేనందున అధికారులు ఇక్కడ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేశారని అయితే ఈ కాలనీలో జనావాసం అధికంగా పెరగడంతో డంపింగ్ యార్డు ఇక్కడే ఉండటం వలన పాడేరు పట్టణంలో ఉన్న అన్ని వీధుల్లో పంచాయితీ పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్త వ్యర్థ పదార్థాలను ఈ డంపింగ్ యార్డులో పారవేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్స రాలుగా సిల్వర్ నగర్ ఎంతో అభివృద్ధి చెంది అనేకమంది ఈ ప్రాంతంలో సొంత గృహాలు నిర్మించుకొని నివాసాలు ఉంటున్నారన్నారు. ఈ కాలనీలో సుమారు వందకు పైగా కుటుంబాలు జీవిస్తున్నారని ఈ పరిస్థితుల్లో సిల్వర్ నగర్‌కు కేవలం వంద అడుగులు దూరంలో డంపింగ్ యార్డు ఉండటం వలన దుర్వాసన వెదజల్లుతూ వాతావరణం కలుషితమై సిల్వర్ నగర్ వాసులు తరుచూ అనారోగ్యానికి గురౌతున్నామన్నారు. దోమలు, ఈగలు గణనీయంగా పెరిగి అనేకమంది మలేరియా, డెంగ్యూ ప్రమాధకరంగా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డు వలన దీర్ఘకాలిక వ్యాధులకు కారణం అవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు, కావునా సిల్వర్‌నగర్ కాలనీ వాసులకు ప్రమాదకరంగా మారిన డంపింగ్ యార్డును తొలగించి జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని కాలనీవాసులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.





గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని న్యాయంపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన దృశ్యం. ( నక్కపల్లి - ప్రభాతవార్త )

## కాఫీ రైతుల ప్రోత్సాహక నిధులు తక్షణమే విడుదల చేయాలి

అరకులోయ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



అరకులోయ మండలం బొండం పంచాయతీ పరిధిలో గల కాఫీ రైతులు ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన కాఫీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. గిరిజన కాఫీ రైతు సంఘం నాయకులు గత్తుం బుజ్జిబాబు మాట్లాడుతూ 2018 నుండి కాఫీ రైతులకు రావలసిన ప్రోత్సాహక నిధులు ఐటిడిఎ చెల్లించకుండా జాప్యం చేయడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. తక్షణమే రైతుకు రావలసినటువంటి నిధులు విడుదల చేసి వారి ఖాతాలు జమ చేయాలని గిరిజన కాఫీరైతు సంఘం డిమాండ్ చేసింది. కాఫీ రైతు సంఘం పంచాయితీ కమిటీ సభ్యులు జి.బుజ్జి బాబు టీ. జోషి, దయనిధి, సాయి, అర్జున్, లక్ష్మణ్, జ్యోతి, రమేష్, గోపి పాల్గొన్నారు.

## 10న ఉపమాకలో మెగా ఐ క్యాంపు

నక్కపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో ఈ నెల 10న శనివారం ప్రత్యేక కంటి వైద్య శిబిరం జరుగుతుందని డా.పి.అనిల్ వర్మ, స్పందన చేయూత ఫౌండేషన్ ప్రతినిధి బుచ్చిరాజు మంగళ వారం తెలిపారు. విశాఖ స్టీల్‌సిటీ లయన్స్ క్లబ్, విశాఖ కంటి ఆస్పత్రి, పెదగుమ్ములూరు వెంకటేశ్వర ఆస్పత్రి, ఉపమాక దుర్గా భవానీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉచిత కంటి వైద్యశిబిరంతో పాటు షుగర్, బీపీ పరీక్షలు కూడా వైద్యనిపుణుల బృందం చేస్తుందని, ఈ అవకాశాన్ని ఉపమాక పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని వారు కోరారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డులు తీసుకురావాలని, కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి విశాఖ తరలించి కంటి ఆపరేషన్లు చేయిస్తామని చెప్పారు.

## కొండవీధిలో ఘనంగా అన్న సమారాధన

అరకులోయ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అరకులోయ కొండవీధిలో బ్లాక్ రెబల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు, చందు పాడి ప్రత్యేకంగా పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. గణేష్ మహోత్సవాలను, నిమజ్జన కార్యక్రమాలను జాగ్రత్తలు తీసుకొని చేయాలని సర్పంచ్ దాసు బాబు పేర్కొన్నారు. బ్లాక్ రెబల్ కమిటీ నాయకులు గిరి, శివ, ఎల్లారి, కార్పెంటర్ శ్రీనివాసరావు, వెంకట్రావు, కొండపల్లి శ్రీను, సంజు, రాజ్ కుమార్, అప్పన్న, బాబు, ఏనుగు తల రాము అన్న సమారాధనలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ఎస్ఐ ఆమన్‌రావు అందించిన వివరాలు ప్రకారం ఒక వ్యక్తి 10 మద్యం సీసాలను కలిగి ఉన్నాడన్న విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## యోగ పోటీల్లో లయవర్ధన్

యలమంచిలి, సెప్టెంబర్6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గొంతెన లయవర్ధన్ ఆగస్టు 28,29 తేదీల్లో నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన యోగ పోటీల్లో 14 నుండి 16 సం.ల బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో రాష్ట్ర స్థాయిలో నిలిచి పథకం సాధించారు. ఈ పోటీల్లో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని అక్టోబర్ నెలలో పంజాబ్‌లో జరిగే జాతీయ యోగా పోటీలకు ఎంపిక చేశారు. త్వరలో మలేషియాలో జరిగే యోగ పోటీల్లో పాల్గొన్నట్లు లయవర్ధన్ తెలిపాడు. యోగా పోటీల్లో పథకం సాధించి లైవ్ వద్దను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్వో అప్పారావు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు అభినందించారు.

## వినాయక చవితి సందర్భంగా పారాయణం

యలమంచిలి, సెప్టెంబర్6 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ ప్రజా ఆరోగ్య కార్యదర్శిలో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పారాయణం జరిగింది. యలమంచిలి పట్టణంలో వేద పండితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు ప్రజా ఆరోగ్య గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరంలో ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలి : డిటిసి

మాధవధార, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

గంభీరంలో జరుగుతున్న ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్ పనులను గడువు ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టరుకు ఆదేశాలను జారీ చేశారు. మంగళవారం నాడు ఈ ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్ పురోగతిని తనిఖీ చేయడం జరిగింది. ఫిట్నెస్ సెంటర్ నిర్మాణ పనులు 25 శాతం వరకు పూర్తయ్యాయని మిగిలిన పనులను మార్చి లోగా పూర్తి చేసి ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.వేణుగోపాల్‌రావు, ఎం.బుచ్చిరాజు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రమ జీవులు : డిఇఓ



విశాఖపట్నం, సెప్టెంబర్6 ప్రభాతవార్త

విశాఖవేలి పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాధికారి చంద్రకళ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా.ఈశ్వరి ప్రభాకర్ పాల్గొన్నారు. డి.ఇ.ఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమ జీవులని నిత్యం విద్యార్థుల ఉన్నత స్థితికి పాటు పడతారని, ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధిపై శ్రద్ధ వహించాలని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా.ఈశ్వరి ప్రభాకర్ ఉపాధ్యాయులు మహోన్నత వ్యక్తులన్నారు. ఉప విద్యాధికారి సర్వశిక్ష అభియాన్ అదనపు పథక సంచాలకులు కోర్డినేటర్ శ్రీనివాసు, బార్క్ సైంటిస్ట్ అయిన ఇంద్రజిత్ పాత్ర మాట్లాడుతూ కేవలం ఉపాధ్యాయులవల్లే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అందుకోగలరని తెలియజేశారు. పాఠశాల ఆఫీస్ సిబ్బందితో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ద్విచక్ర దొంగల ముఠా అరెస్ట్ .. 12 బైక్‌లు స్వాధీనం

జి.మాడుగుల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త





జి.మాడుగుల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాడేరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో బైకు దొంగతనాలు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో జి.మాడుగుల ఎస్సై శ్రీనివాస్ వారి బృందంతో వాహనాల తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో ముగ్గురు తనిఖీలు చేస్తున్న పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుబాల గళారీ, సుభాష్ గళారీ, అబాల బారిక్‌లను అరెస్ట్ చేసి విచారణ చేయగా జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనకాపల్లి జిల్లాలో మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో బైకులు, చింతపల్లి3, అనంతగిరి 2, డుంబ్రిగుడ1, కశింకోట1 పరిధిలో మూడు బైకులు మొత్తం 12 బైకులు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరిలో బాబుల హరిజన్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి పరారైనట్లు తెలిపారు. దొంగిలించిన బైకులను స్వాధీన పరచుకుని నిందితులు ముగ్గుర్ని కోర్టుకి తరలించి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. బైకు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బీజెపి కో ఆర్డినేటర్ రామానాయుడు సన్మానం

భీమునిపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు దినోత్సవం పురస్కరించుకుని బిజేపి భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో భీమిలిలో వున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రెయ్య ఆదయ్య, జయంతి రాధా కుమారి, కర్రోతు ఇందుమతి, పి.రాజేంద్ర ప్రసాద్ వర్మ, లచ్చుబుగత కనకేశ్వర రావు ఇంటికి వెళ్ళి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారికి శాలువ కప్పి సన్మానించారు. బిజేపి భీమిలి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బడే విజయ్ కుమార్, 3వ వార్డు కో ఆర్డినేటర్ బూర అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు.

## గోడకూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి



భీమునిపట్నం,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఇంటి నిర్మాణం జరుగుతుండగా గోడకూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన తగరపువలసలో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం చిట్టీవలస గణేష్ థియేటర్ దగ్గర ఒక ఇంటి నిర్మాణం కోసం భీమునిపట్నం, బ్యాంకు కాలనీకి చెందిన ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు వచ్చారు. అయితే మంగళవారం ఇంటి నిర్మాణంలో భాగంగా ఇద్దరు నిలబడి పనిచేస్తున్నారు. మల్లేటి రమణ(50) కింద కూర్చుని పనిచేస్తుండగా, గోడ కూలడంతో సిమెంట్ పోల్ కూడా మల్లేటి రమణ మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భీమిలి పోలీసులు మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న ప్రభుత్వం




నర్సీపట్నం, సెప్టెంబర్6 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ఏపీ యుడబ్ల్యుజే జిల్లా కార్యవర్గ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరులో నిబంధనలను సడలించాలని, హెల్త్ స్కీమ్ పునరుద్ధరించాలని, ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని, జర్న లిస్ట్ సంక్షేమ పథకాన్ని పునరుద్ధరించి నిధులు విడుదల చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. విశాఖ రూరల్ ఉమ్మడి జిల్లా పరిధిలో కొత్తగా ఏర్పాటైన అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు, రెండు కార్యవర్గాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఏపీ యుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంబాబు, ఏపిఈఎంజేఏ రాష్ట్ర కార్యదర్శి కిషోర్, జిల్లా అధ్యక్షుడు జగదీష్, జిల్లా కార్యదర్శి వన రాజు అక్రిడేషన్ కమిటీ సభ్యులు చంద్రరావు, జిల్లా సెక్రెటరీ జోగి నాయుడు పాల్గొన్నారు పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా నర్సీపట్నం టౌన్ ఎస్ఐ దివాకర్ యాదవ్ హాజరయ్యారు. జర్నలిస్టులకు బైక్ స్టిక్కర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మాడుగుల సెప్టెంబరు 6 ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలో గల ఎం.కోటపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందన కొట్ని శ్రీను (35) అనే వ్యక్తి గత కొంత కాలంగా మతి స్థిమితం లేక తిరుగుతూ ఈనెల నాలుగున పురుగుల మందు సేవించగా అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అతని ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై దామోదర్ నాయుడు మంగళవారం తెలిపారు.

## గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

మాడుగుల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అల్లూరు జిల్లా ఏజెన్సీ నుంచి బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం మాడుగుల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం వాహనాలు తనిఖీలు భాగంగా కేజే పురం జంక్షన్లో బస్సులు తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వి.నవీన్ ఆచార్యులు, కుమ్మరి సందీప్ నుంచి మూడు కిలోలు గంజాయిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు చెప్పారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించరాదు



మాడుగుల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వ నిర్వహి స్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో రాజీ పడవద్దని ఎంపీపీ రామ ధర్మజా ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం విద్యార్థుల ఫిర్యాదు మేరకు మాడుగుల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలతో కలిసి పరిశీలించి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఉపాధ్యాయలకు సూచించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపిటిసిలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర్ మహేశ్వరి, షేక్ ఉన్నీష బేగం, పాల్గొన్నారు.

## పిఎస్ పేటలో గడప గడపకు మన ప్రభుత్వం

చోడవరం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చోడవరం సచివాలయం-4 పరిధిలో గల పిఎస్ పేట, బంగారమ్మపాలెంలో పర్యటించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అధికారులను ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం సచివాలయం సమీక్షలో పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



రైతులంతా ప్రభుత్వం కల్పించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మోహనరావు అన్నారు. మండలంలో గల కిలగాడ, కించాయిపుట్టు పంచాయితీ కేంద్రాల్లో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వ్యవసాయశాఖ ద్వారా రాజ్మా విత్తనాలను వ్యవసాయశాఖ అధికారి మోహన్‌రావు, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు శివశంకర్, సుభాష్‌చంద్రల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతీ రాయితీలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని రైతులంతా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పక పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలకు వెళ్లకుండా డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులు : వైసీపీ

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ ఉబ్బెగుల, దొరగూడ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ ఏడాది విద్యా సం. ప్రారంభం నుంచి పాఠశాలలకు వెళ్లకుండా విధులకు డుమ్మా కొడుతున్నారని వైసీపీ నేతలకు ఆయా గ్రామస్తులు తెలియజేశారు. మంగళవారం ఉబ్బెగుల, దొరగూడ గ్రామాల్లో వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, వైసీపీ నేతలు పర్యటించారు. గ్రామ గిరిజనులు తమ గ్రామంలో పాఠశాలకు ఉపాధ్యాయులు రావడం లేదని, మా పిల్లల విద్య పరిస్థితి ఏంటని నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి వైసీపీ నేతలు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎంఈవో చెల్లయ్య మాట్లాడుతూ ఉబ్బెగుల, దొరగూడ పాఠశాల ఉపాధ్యాయులపై విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని గతంలో వీరికి జీతాలు నిలుపుదల చేసిన సందర్భాలున్నాయని ఎంఈవో తెలిపారు.

## చిలకపేటలో ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



విశాఖపట్నం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సామాజిక సేవ లక్ష్యంగా 39వ వార్డు చిలకపేట ఏరియాలో సీ.కె.పి. లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో (అల్ మదద్ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ) సపోర్ట్‌తో ఓమ్ని ఆర్కే హాస్పిటల్ సహాయంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని విశాలాంధ్ర ఉమ్మడి విశాఖపట్నం జిల్లా బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి. రామకృష్ణ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపుకు పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది ప్రజలు తరలివచ్చారు. సికెపీ లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్యసేవలను సుమారు 200 మంది వైద్య సేవలను అందుకున్నారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలకు, పెద్దలకు పలు వ్యాధినిర్ధాన పరీక్షలను చేసి తగు ఆరోగ్య సలహాలను అందించారు. విశాలాంధ్ర బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి.రామకృష్ణ, 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, అంగన్వాడి టీచర్. ఎం.సత్య, సి.కె.పి లోకల్ బోయ్స్ రవి, నవీన్, నూక రాజు, నవీన్, సంజయ్, వంశీ, రాజేష్, దుర్గాప్రసాద్ , ప్రేమ్, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, హరీష్, ఆసుపత్రి వైద్య సిబ్బంది గౌరీనాయుడు. కృష్ణ వేణి పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## తోటపల్లి కాలువ పరిశీలన : కలెక్టర్



గరివిడి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని, వ్యవసాయాధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. సాగునీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. సాగునీటి కాలువలను, చెరువులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వరి పంటలకు బదులు అపరాలను సాగు చేయాలని సూచించారు. మండలంలోని శేరిపేట గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా గ్రామం వద్ద తోటపల్లి కాలువపై నిర్మించిన సైఫూన్‌ను పరిశీలించారు. అనంతరం పంటపొలాలను వీక్షించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తోటపల్లి కాలువ మంచి నీరు రాకపోవడంతో గ్రామంలో ఉబాలు జరగలేదని, నారు ఎండిపోతుందని రైతులు చెప్పారు. కాలువలను బాగు చేయించి వచ్చే ఏడాదికైనా కాలువల ద్వారా సాగునీరు వచ్చేలా చూడాలని రైతులు కోరారు. తమకు సబ్సిడీపై పెసలు, మినప విత్తనాలను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. తోటపల్లి ప్రాజెక్టుపైన తగినంత వర్షపాతం లేదని, అందువలన సాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదించడంతో పాటు, ఉపాధిహామీ పథకం ద్వారా కాలువల నిర్వహణకు ప్రయత్నం చేస్తామని వచ్చే ఏడాది నాటికి ఈ సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా, వరికి బదులు అపరాలు లాంటి తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని సూచించారు. రైతుల విజ్ఞప్తి మేరకు మినప, నల్లపెసర విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావును, ఏఒ సంగీతను ఆదేశించారు. నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను తక్షణమే సర్వే చేసి, అవసరమైన విత్తనాలను రైతులకు అందించాలని కలెక్టర్ సూచించారు.

## తోటపల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పరిశీలన



గుర్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని గూడెం వద్దనున్న తోటపల్లి తోటపల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్‌ను కలెక్టర్ ముందుగా పరిశీలించారు. ఈ కెనాల్ ద్వారా సుమారు ఆరు వేల ఎకరాలకు నీరందుతుందని కెనాల్ పూడికలు, పచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోయిన కారణంగా నీరు వెళ్ళే పరిస్థితి లేదని, తోటపల్లి ఇఇ రామచంద్రరావు వివరించారు. అనంతరం పెనుబర్తి వద్ద తోటపల్లి ప్రదాన కుడి కాలువను కలెక్టర్ సందర్శించారు. ఈ కాలువలో 96.5 కిలోమీటర్లు వరకు మాత్రమే నీరు వచ్చిందని, పూడికలు, పిచ్చిమొక్కల కారణంగా దిగువకు నీరు రావడం లేదని ఇఇ తెలిపారు. కాలవల నిర్వహణకు దాదాపు ఎనిమిదేళ్ళగా నిధులు రావడం లేదని, లస్కర్లు కూడా మంజూరు కాలేదని, తెలిపారు. ఫలితంగా సాగునీటి కొరత ఏర్పడిందని ఇఇ వివరించారు. అనంతరం కెల్ల రైతుభరోఆ కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సూర్యకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి, గ్రామంలో పంటల పరిస్థితి తెలుసుకున్నారు. ఎరువుల సరఫరా, లభ్యతపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా సరిపడిన ఎరువులను సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించి, దాని వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో అమలు చేస్తున్న మద్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను స్వయంగా ఆమె రుచి చూశారు. మెనూ, పిల్లల సంఖ్యపై ప్రశ్నించారు. కిచెన్‌షెడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిగా చేయాలని సూచించారు. అనంతరం పదోతరగతి వెళ్ళి, విద్యార్థులతో మాట్లాడారు. వారిచేత పాఠాలను చదివించి, పరీక్షించారు. బాలికలందరినీ సఖి గ్రూపుల్లో చేర్చాలని సూచించారు. ఈ పర్యటనలో గుర్ల తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ బి.కల్యాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు పట్టించుకోని పోలీసులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎస్.కోట పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. స్థానిక దేవి బొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే జంక్షన్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యలతో వాహనాలు రాక పోకలు స్తంబించుకుపోతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు వద్ద మోటారు సైకిళ్ళు, ఆటోలు ఇంకా పలు వాహనాలు నిలిపి వేయడంతో వచ్చిపోయే వాహనాలు రాకపోకలకు తీవ్రస్థాయిలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా రోడ్డుకు ఆనుకుని కూరగాయల దుకాణాలను పలువురు వ్యాపారులు ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. ముఖ్యంగా దేవిబొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే జంక్షన్ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. గతంలో ఈ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలను అరికట్టేందుకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. అయినప్పటికీ మళ్ళీ షాపులు యదావిధిగా ముందుకు వచ్చేశాయి. దీంతో ట్రాఫిక సమస్య మళ్ళీ మొదటికి చేరుకుంది. రోజు ట్రాఫిక్ సమస్యలతో నానా హైరానా ఎదుర్కొంటున్నామని సంబందిత పోలీస్‌శాఖ స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## ఆశవర్కర్ల సమస్యలు తీర్చండి

పార్వతీపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఆశ వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు సమస్యలపై ఆ యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు మాట్లాడుతూ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశ వర్కర్ల గాను కమ్యూనిటీ హెల్పర్స్ గానూ కనీస వేతనం 28వేల రూపాయల వరకు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని రాజకీయ వేదింపులు ఆపాలని బాగా పనిచేసిన ఫోన్లు ఇవ్వాలని, కరోనా వైరస్ వ్యాప్తి చెంది కోవిడ్ కాలంలో మరణించిన వారికి పది లక్షల రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ సమస్యలపై సెప్టెంబర్ 20న పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే దర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసిన ఆశావర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

## పక్కా సమాచారంతో హాజరు కావాలి!

పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అధికారులంతా కూడా పూర్తిస్థాయి పక్కా సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ఇకపై జరిగే సమావేశాల్లో పూర్తి సమాచారంతో తప్పకుండా రావాలని సూచించారు. అలానే ప్రజాప్రతినిధులు అంతా సభకు విచ్చేసి ముందుగానే తమ గ్రామ స్థాయి సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించుకుని ఈ సమావేశంలో వాటిని సభ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటికి తప్పక పరిష్కారం చేసి చూపాల్సిన బాద్యత అదికారులపై ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ప్రతీ సమస్యకు పరిష్కాపరం చూపడం సభ ఉద్దేశ్యం కాబట్టి ప్రజాప్రతినిధులు అంతా కూడా ఈ క్రాప్ చేయించాలని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాద్యత తీసుకుని చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి సభ్యులు మజ్జి శోభారాణి, జడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.బాగ్యశ్రీ, వైస్ ఎంపిపి ఎస్.జగన్నాథరావు, పి.శంకరరావు, ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర ్పంచ్‌లు, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న దీపారాధన కార్యక్రమం

గజపతినగరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక దిగువవీధిలో ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంటుంది. శ్రీ రామదూత యువజన సంఘం సభ్యులు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్స వాల నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రాత్రి శివలింగాకారంలో దీపాలతో అలంకరించిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం!

బొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని కొండకిండాం గ్రామంలో సర్పంచ్ పి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అప్పలనర్సయ య, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మేరకు గడపగడపకు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చల్లచలంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు రాపాక సూర్యప్రకాశరావు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపి గొండేల ఈశ్వరరావు, తహశీల్దార్ శ్రీనివాసమిశ్రా, ఎంపిడిఒ వేదవతి, తదితరులు పాల్గొన్నారు.

## 90శాతం రాయితీపై అపరాలు సరఫరా



పాచిపెంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ చివరదశ రావడంతో రబీ సీజన పంటకు అవసరమైన అపరాలు విత్తనాలు గిరిజన రైతులకు 90 శాతం రాయితీతో అందించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో మంగళవారం పద్మాపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో గిరిజన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మంగళవారం పద్మాపురం రైతుభరోసా కేంద్రం పరిధిలో గిరిజన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటల మరి కొద్ది రోజుల్లో పూర్తవుతుందని వాటి స్థానంలో గిరిజన రైతులు అపరాలు సాగు చేసుకుంటే ఆదాయంతో పాటు భూమి కూడా సారవంతం అవుతుందని దీనికి కావాల్సి న విత్తనాలను ప్రభుత్వం 90 శాతం రాయితీపై అపరాలు అందిస్తుందన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల సారవంతం అవ్వాలంటే పంట మార్పిడి విదానాలను తప్పనిసరి పాటించి ఏకపంట విదానంతో ఒకే రకమైన పోషకాలు భూమి నుంచి గ్రహింపబడ్డాయన్నారు. సరైన భూసార పరిరక్షణ చర్యలు తీసుకోకపోయినట్లయితే ఆయా పోషక లోపాలు కనిపించి రాబోయే రోజులలో దిగుబడులు ఘనంగా తగ్గిపోతాయని రైతులకు తెలిపారు. కాబట్టి రైతులు పంట మార్పిడి విదానాన్ని పాటించి ప్రతి పంటను మార్చి పప్పు దినసుల పంటలతో మార్పి చేసినట్లయితే వేరు వ్యవస్థపై ఉన్న బుడిపెలులో ఉన్న రైజోబియం బ్యాక్టీరియా ద్వారా గాలిలో ఉన్న నత్రజని భూమిలోకిని నిక్షేపించబడి భూమి సారవంతం అవుతుందని తద్వారా రసాయన ఎరువలపై తగ్గుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పవిత్ర పాల్గొన్నారు.

## మన మండల ప్రగతే మన లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మన మండల ప్రగతే మన లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండల సర ్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈసమావేశం ఎంపిపి శంబంగి లక్ష్మి అద్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మాట్లాడుతూ5.13 కోట్లు కొళాయిలు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మన మండలంలో 32 జగనన్న లేఆవుట్లు కు పూర్తిస్థాయిలో కొళాయిలు వేస్తామన్నారు. టెండర్లుకు సిద్దం చేసామన్నారు.ఇంటి కొళాయిలు అలజంగి చింతాడ,ఎన్‌టిఆర్‌కాలనీకు నీరు అందలేదని అన్నారు.అలజంగి ఎస్సీ కాలనీకు నీరు అందలేదని అన్నారు.ఎఇ మాట్లాడుతూ 16 సచివాయ భవనాలు పూర్తిచేసామని అన్నారు. మండలంలో 43 నాడు నేడు పనులు 18 పాఠశాలు ఎంపికయ్యాయని ఎటువంటి రాజకీయానీకి తావులేకుండా ఈపనులపూర్తి గా విద్యాకమిటీల ఆద్వర్యంలో పూర్తిపనులు చేస్తారని అన్నారు. వెంగళ రాయి పనులు 5శాతంతో చివరి ఎకరావరకు నీటిని అందించడంలో సఫలమయ్యామన్నారు. 40శాతం నిధులుతో పూర్తి పనులు చేపట్టి పూర్తిస్థాయిలో నీరు అందించే యందకు చర్యలుతీసు కొంటున్నామని అన్నారు. మండలంలో విద్యుత్ శాఖ ఏఇ మాట్లాడుతూ ఎక్కడ ఏసమస్య వచ్చిన నావంతు కృషి చేసి పరిష్కరించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. అన్ని శాఖలు పూర్తి స్తాయిలో సహకరించి పని చేస్తే అభివృద్ధి చెందుతుందని మండల పార్టీ అద్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు అన్నారు. పార్టీకుల కు అతీతంగా అభివృద్ధికి మీఅందరి సహకారం అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అల్లు బాస్కరావు, తదితరులు పాల్గొన్నారు. పులి బాదితులకు నష్ట పరిహారం ఎమ్మెల్యే అందజేసారు. ఇటీవల పులి చేత గోవులు మృతి చెందిన విషయం తెలిసిందే దీనితో పార్వతీపురం అటివీశాఖాధికారి మాట్లాడుతూ మృతి చెందిన ఆవులకు నష్టపరిహారం 1.5లక్షల అందజేసామని అన్నారు. రిజర్వ్‌ఫారెస్టు భూములలో 2006నుంచి 36వేలహెక్టార్లుకు 26మంది అదికార్లు ఉండాలని 19మంది ఉండడంతో అభివృద్ధి చేయలేకుండా ఉన్నామని అన్నారు. జిల్లాలో గ్రీనికారిడార్‌గా 99హెక్టార్లు గ్రీన్‌కారిడార్‌గా చేయాలని ఉద్దేశంతో మొక్కలు నాటుతున్నామని అన్నారు. డి గ్రేడ్ ఫారెస్టు తయారు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పారెస్టు అధికార్లు సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్.ఐ బాద్యతలు స్వీకరణ

రామభద్రపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



రామభద్రపురం ఎస్.ఐగా బి.సురేంద్ర నాయుడు నియమిస్తూ సోమవారం పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రామభద్రపురం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎస్.ఐ కృష్ణమూర్తి భోగాపురం పోలీస్‌స్టేషన్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు.

## పోషన్ అందించే ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలి



సాలూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ఐసిడిఎస్ సిడిపిఒ సత్యవతి ఆదేశాల మేరకు స్థానిక రామకాలనీ, పెదకోమటిపేట అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మహ (ఇసిసిఇ) డే కార ్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అంగన్వాడీ సూపర్‌వైజర్ భారతి, అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రీ స్కూల్స్‌లో మేదాశక్తిని పెంచుతూ బడి అంటే పిల్లలకు భయం లేకుండా ఇష్టాన్ని పెంచుతాయన్నారు. ప్రతీ తల్లి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, సెంటర్లో ఇచ్చే ఆహారంతో పాటు ఇంటి దగ్గర కూడా పోషణ అందించే ఆహారాన్ని పిల్లలకే ఇవ్వాలని సూచనలు చేశారు. అంగన్వాడీ వర్కర్స్ వి.జ్యోతి, పద్మజ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలు జాతీయ సమగ్రతకు తోడ్పడతాయి

### టిడిపి మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త

గణపతి ఉత్స వాలు జాతీయ సమగ్రతకు, ఐక్యతకు తోడ్పడతాయని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు.నగర పంచాయితీ పరిధిలోని తామస్‌పేటలో జరిగిన గణపతి ఉత్స వాల్లో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఉత్స వాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. అలాగే అన్నసమారాధనను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర ్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గణపతి ఉత్స వాలను నిర్వహించడం శతాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. జాతీయ పండుగలు ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఉత్స వాల నిర్వహణ మంచి సాంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల టిడిపి నాయకులు పసుపులేటి గోపి,15వ వార్డు కౌన్సి లర్ కళ్యాణపు సత్యనారాయణ,టిడిపి నాయకులు ముడిమంచి లక్ష్మణరావు,మజ్జి ఆదినారాయణ పప్పు రాము, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మానవ నైతిక విలువలు పెంచండి

### లయన్స్ పూర్వ గవర్నర్ డిఎస్ఎస్వి వర్మ



గజపతినగరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు కనుమరుగవుతున్న మానవతా,నైతిక విలువలను పెంచాలని లయన్స్ పూర్వ గవర్నర్, మల్టిపుల్ కౌన్సి ల్ చైర్మన డిఎస్ఎస్వి వర్మ పిలుపునిచ్చారు. చైతన్య భారతి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులు, సామాజిక చైతన్యానికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ విద్యార్థి కేంద్రంగా చదువుచెప్పాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర బిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బిఎన్ నరేంద్ర సంస్మరణార్థం నిర్వహించిన లయన్స్‌క్లబ్ 300 సభలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరంచి గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లాన లక్ష్మీనరేన్‌తో పాటు చైతన్య భారతి అధ్యక్షులు ఉప్పలపాటి రమేష్‌రాజు, డాక్టర్ వి.కృష్ణారావు,డాక్టర్ పి.విశ్వేశ్వరరావు,జి అప్పలనాయుడు, జి.లక్ష్మణరావు,డాక్టర్ బొంతల కోటి శంకరరావు,చల్లా రాము తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఎన్.శ్రీదేవి, కెవిపివి వరప్రసాద్,డి.శ్యామలత, ఎం.సాయిసురేష్, వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకుడు చల్లా రాము తదితరులను ఘనంగా సత్కరించారు

## అటు ఆధ్యాత్మికం...ఇటు చారిత్రాత్మకం

### కలగలిసిన క్షేత్రం రామతీర్థం

(నెల్లిమర్ల, ప్రభాతవార్త)

జిల్లా కేంద్రం విజయనగరానికి సుమారు 15 కిలో మీటర్ల దూరంలో నెల్లిమర్ల మీదుగా శ్రీకాకుళం వెళ్లే రోడ్డులో ఉన్న రామతీర్థం రామస్వామివారి దేవస్థానం ప్రఖ్యాత ఆధ్మాత్మిక క్షేత్రంగా, చారిత్రక స్థలంగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్నది. ప్రసిద్ద పుణ్య క్షే త్రం, రామస్వామి వారి దేవస్థానం చుట్టూ పంట పొలాలు, పల్లె గ్రామాలు అందమైన , ఆకర్షణీయమైన ప్రాంతంగా ఉండడంతో ఇటు భక్తులతో పాటు, అటు పర్యాటకులు కూడా రామతీర్థం వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. రామతీర్థం ప్రధానంగా కార్తీక మాసంలో భక్తులు, పర్యాటకులతో సందడిగా ఉంటుంది. కార్తీక వన సందడి కోసం ఈ ప్రాంతానికి వస్తే స్వామి కార్యం, స్వకార్యం ఏక కాలంలో సాధించవచ్చునన్నది పర్యాటకుల భావన.ఒక పక్క సుదూరం వరకు పచ్చని పంట పొలాలు, మరో పక్క 800 అడుగుల ఎత్తులో ఉన్న ఏక శిలా కొండ (బోడికొండ), ఆ కొండపై ఎన్నెన్నో అందాలు తో కూడిన రామతీర్థం ప్రాంతం అందర్ని అలరిస్తుంది.అలాగే ఎన్నో అనుభూతులను మిగులుస్తుంది. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది.

### రెండో భద్రాచలం

రామతీర్థంలోని 16వ శతాబ్దంలో నిర్మించిన రామస్వామి వారి దేవస్థానం రెండో భద్రాద్రిగా పేరుగాంచింది. ఈ ఆలయంలో శ్రీరామనవమితో పాటు శివరాత్రి నాడు, ఏటా భీష్మ ఏకాదశి నాడు పెద్ద ఎత్తున ఉత్స వాలు నిర్వహిస్తారు. మిగిలిన రోజుల్లో భక్తుల సంఖ్య ఒక మాదిరిగా ఉంటుంది.ఈ దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. ఆలయ అర్చకుడు రేజేటి మల్లికార్జున శర్మ పలు రకాల పూజలు నిర్వహించడం తో పాటు భక్తులను ఆకట్టుకుంటారు.సహజంగా దేవుడి పెళ్లి జరిగిన తర్వాతే ఈ ప్రాంతీయులు వివాహాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదంటే భక్తులకు రామతీర్థం రాముడిపై ఉన్న నమ్మకం ఎంతో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

